తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, నవంబర్ 19, 2025 | సంపుటి-1 సంచిక-336 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

## ప్రజాస్వామ్యం అపహాస్యం!

- కాంగ్రెస్ దురహంకారానికి నిదర్శనం
- ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు..
- బిఆర్ఎస్ నేతపై పెట్టిన అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ చేయాలి
- డీజిపిని కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి

4





# స్కానింగ్ పేర.. చిదిమేస్తున్నారు..!

3

### ఉమ్మడి జిల్లాలో గుట్టుగా లింగనిర్ధారణ పరీక్షలు

- స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల ఇష్టారాజ్యం
- గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సాగుతున్న దందా
- అధికారిక కమిటీలు ఉన్నవి నామమాత్రమే..
- ఒక్కో పరీక్షకు రూ. 1030 వేల వరకు వసూలు
- అబార్షన్ చేస్తే రూ. 50 వేల నుండి లక్ష వరకు వసూలు ?
- అధికారులకు తెలిసినా చర్యలు శూన్యం..
- మామూళ్ళ మత్తులో వైద్యారోగ్యశాఖ అధికారులు..

అమ్మ కడుపులో ఆడపుట్టుక ప్రాణం పోసుకుంటుందని తెలిస్తే చాలు.. గర్భంలోనే పిండాన్ని చిదిమేస్తున్నారు. ఆడ పిల్ల అంటేనే సమాజంలో అదోరకమైన భావన ఉండడంతో ఏటేటా భ్రూణ హత్యల దారుణాలు పెరిగిపోతున్నాయి. **1994** గ్రూణ హత్యల నివారణ చట్టం ప్రకారం ఇట్లాంటి కార్యక్రమాలకు పాల్పడినా లేదా ప్రోత్సహించిన చట్టరీత్యా శిక్షార్హులు, నిత్యం జిల్లాలో ఎక్కడో ఒక చోట గుట్టు చప్పుడు కాకుండా ప్రూణ హత్యలు యథేచ్ఛగా జరిగిపోతున్నా...మామూళ్ళ మత్తులో పడి వైద్యాఆరోగ్యశాఖ అధికారులు మాత్రం తేలికగానే తీసుకుంటున్నారనే విమర్శలు పెద్దఎత్తున వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ఇదే పనిగా పెట్టుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నా వైద్యాఆరోగ్యశాఖ తనిఖీలు నిర్వహించకపోవడంతో వైద్యుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. కట్టడి చేయాల్సిన అధికారులే ప్రేక్షకపాత్ర పోషించడంతో భ్రూణ హత్యల దారుణాలు ఆగడంలేదనే ఆరోపణలున్నాయి.

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)

## వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం తుది దశకు
- ప్రసూతి , శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2






2

## సహకార సంఘం.. రైతులకు ఆర్థిక బలం

- దినదినాభివృద్ధి చెందుతున్న సొసైటీ
- ఆయిల్ ఫామ్ సాగు లాభాలు భాగు
- రైతులు ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

## ఏసీబీకి చిక్కిన అవినీతి చేప !

- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టుబడిన టేక్మాల్ ఎస్సై
- బిల్డింగ్ పై నుంచి దూకి పరుగులు పెట్టిన ఎస్ఐ
- సినీ పక్కిలో చేజింగ్ చేసి పట్టుకున్న ఏసీబీ సిబ్బంది
- ఎస్సై అరెస్టుతో పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు..

4






అవినీతి నిరోధక శాఖకు మెదక్ జిల్లా టేక్మల్ ఎస్సై రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని హేసన్ మహమ్మద్ పల్లి గ్రామంలో హార్వెస్టర్ బ్యాటరీ చోరీ సంఘటనలో బాధితుల వద్ద **50** వేల లంచం తీసుకుంటూ టేక్మాల్ ఎస్సై ఏసిబికి పట్టుబడ్డారు. బాధితుడు పాండు ఫిర్యాదుతో ఏసిబి అధికారులు పథకం వేశారు. మంగళవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజేష్ కు బాధితుడు పాండు నాయక్ **50** వేల రూపాయలను అందజేస్తున్న క్రమంలో అవినీతి శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

- టేక్మాల్, (సిరిన్యూస్)

# సహకార సంఘం.. రైతులకు ఆర్థిక బలం




- దిన దినాభివృద్ధి చెందుతున్న సొసైటీ
- ఆయిల్ ఫామ్ సాగు లాభాలు భాగు
- సొసైటీ ఆదాయంతో రైతులకు మేలుకూర్చే ప్రణాళికలు
- రైతులు ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలి
- ఘనంగా 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి నవంబర్ 18 ( సిరి న్యూస్ )**రైతుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాలు దోహద పడతాయని సహకార సంఘాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహమ్మద్ నగర్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... సహకార సంఘాల వార్షికోత్సవం సాంప్రదాయమని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వ్యవసాయ అవసరాలకు వివిధ రకాలుగా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు .సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా దళారీల భారీ నుండి రైతులను కాపాడమే గాక సంఘం బలోపేతం అవుతుందని అన్నారు. దాన్యం కొనుగోలు ద్వారా వచ్చే కమిషన్లతో సంఘం అభివృద్ధికి వినియోగిస్తారని అన్నారు. మహమ్మద్ నగర్ సహకార సంఘం దిన దినాభివృద్ధి చెందుతూ లాభాల బాటలో నడుస్తుందన్నారు . అలాగే రైతులు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలని అన్నారు ఆయిల్ ఫామ్ ఒకసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు వస్తుందని ఎలాంటి జంతువుల బెడద లేకుండా తక్కువ నీటితో పంట సాగు చేసుకోవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలు సాగు చేసుకోవచ్చునని మూడు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఆదాయం వస్తూనే ఉంటుందని అన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలన్నారు .సహకార సంగం చైర్మన్ గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్లు చేస్తున్నామని ఆసక్తిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సంఘం కోటి 50 లక్షల పైగా లాభాల బాటలో నడుస్తుందన్నారు. ప్రస్తుతం సంఘం ద్వారా అసైడ్ భూములకు క్రాఫ్ లోన్లు అందిస్తున్నామన్నారు. లాభాల ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా సంఘం సభ్యుల సూచన మేరకు ఇతర కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఫై రైతులకు సి ఎఫ్ ,ఎల్ కౌన్సిలర్ దురేష్ , ఆసీఫ్ అవగాహన కల్పించారు. రైతులు సైబర్ నేరాల బారిన పడద్దని ఫోను కు వచ్చే ఎలాంటి బ్యాంకు ఓటీపీలు, లింకులు ఓ పెన్ చేయొద్దని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం జిల్లా అధికారి రాజ్ కిరణ్ ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, సొసైటీ సీఈవో దుర్గా గౌడ్, సిబ్బంది సుధాకర్ ,విష్ణు ,అనిల్ , రైతులు దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సారా రామా గౌడ్, శ్రీనివాస రావు, ఎల్లం, పోల నవీన్, బోయిని వీరయ్య , వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.







# వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం తుది దశకు
- ప్రసూతి మరియు శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్; నవంబర్ 18(సిరిన్యూస్)** వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం చివరి దశలో ఉందని, ప్రసూతి, శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణం పిల్లికోట్టాల్ లో మెడికల్ కళాశాల ,క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా మెడికల్ కళాశాలలో తరగతి గదులు,ల్యాబులు, డెమో రూ మ్లు ,లైబ్రరీ లను పరిశీలించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొదటి సం: లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.మెడికల్ విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని,ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఈ నెలలోనే రెండవ సం; విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడం తో వారికి హాస్టల్ సదుపాయం, ప్రశాంత వాతావరణం లో తరగతులు,ప్రాక్టికల్స్, డెమో లు నిర్వహించి ఉన్నత వైద్య విద్యార్థులు గా తీర్చి దిద్దాలన్నారు.మెడికల్ కళాశాల లో ఏవైనా పెండింగ్ పనులుంటే వెంటనే పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం చివరి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించారు. తొందరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.మాతా శిశు కేంద్రంలో రోగులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలో అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి శ్రీరామ్ ,ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపరెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, వివిధ, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.







# స్కానింగ్ పేర.. చిదిమేస్తున్నారు!

## ఉమ్మడి జిల్లాలో గుట్టుగా లింగనిర్ధారణ పరీక్షలు

- స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల ఇష్టారాజ్యం
- గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సాగుతున్న దందా
- అధికారిక కమిటీలు ఉన్నవి నామమాత్రమే..
- ఒక్కో పరీక్షకు రూ.1030 వేల వరకు వసూలు
- అబార్షన్ చేస్తే రూ.50 వేల నుండి లక్ష వరకు వసూలు ?
- అధికారులకు తెలిసినా చర్యలు శూన్యం..
- మామూళ్ళ మత్తులో వైద్యారోగ్యశాఖ అధికారులు..

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్) ఉమ్మడి మెదక్ జిల్లాలో అడ్డగోలుగా లింగనిర్ధారణ పరీక్షలు అనేకం జరుగుతూనే ఉన్నాయి. ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లు రేడియాలజీ సెంటర్ లు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు వీటికి అడ్డాగా మారాయి. లింగనిర్ధారణ పరీక్షలకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం. అయితే స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు నిబంధనలను గాలికి వదిలేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్ లు, నర్సింగ్ హోమ్ లు రేడియాలజీ సెంటర్లల్లో 20 శాతం వరకు భాగస్వాములేనన్న ఆరోపణలున్నాయి. ప్రైవేట్ ఆస్పతులకు ఇదో అదనపు వ్యాపారంగా మారింది.వాస్తవానికి ఇటువంటి వాటిపై నిత్యం తనిఖీలు చేయాలి. కానీ అవీ సరిగ్గా జరగడం లేదు. ఇంత వరకు ఎంత మందిని పట్టుకున్నారు.? ఎంత మంది డాక్టర్ల రిజిస్ట్రేషన్లు రద్దయ్యాయి? ఎన్నింటిని సీజ్ చేశారనే విషయంలో వైద్యాఆరోగ్యశాఖ వద్ద సమాచారమే లేదు.

### నిబంధనలు గాలికి..

జిల్లాలో అడ్డగోలుగా వెలిసిన స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలను గాలికి వదిలేస్తూ అడ్డగోలుగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గర్భిణీలకు ఏమైన ప్రాణాపాయం ఉందన్న సమయంలోనే లింగనిర్ధారణ పరీక్షలు చేయాల్సిఉంటుంది. కానీ కొందరు వైద్యులు చిన్నపాటి సమస్యలకు కూడా స్కానింగ్ పరీక్షలు చేస్తూ అందినకాడికి దండుకుం టున్నారు. దీంతో గర్భంలో పెరిగే శిశువు మగ అని అప్పుడే తెలిసిపోవడంతో భ్రూణహత్యలకు సిద్ధమవుతున్నారు. ఒక్కో స్కానింగ్ పరీక్షల కు నిర్వాహకులు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు దండుకుంటున్నారు. అత్యవసర సమయంలో అధికంగానే వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాల్లో కొన్ని స్కానింగ్ సెంటర్లు ఎలాంటి అనుమతలు లేకుండానే నిర్వహిస్తున్నాచర్యలు తీసుకునేందుకు వైద్యాఆరోగ్యశాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. కొందరూ వైద్యులు భ్రూణ హత్యలు చేయడమే పనిగా పెట్టుకున్నట్లు ఆరోపణలున్నాయి. కేవలం నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు మాత్రమే చేస్తూ వదిలేయడంతో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల అగడాలు మితిమీరిపోతున్నాయని అందరికీ తెలుసు. కానీ చర్యలుండవు.ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్ లు క్లీనిక్ అబార్షన్లు జరుగుతునే ఉన్నాయి. ఇదంతా ఆస్పత్రులకు, వైద్యశాఖకు తెలిసిన విషయమే. కానీ ఎవరూ భయపడరు. అబార్షన్ల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన వారికి నగదు ప్రోత్సాహం ప్రకటిస్తే ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బందే ఇటువంటి సమాచారాన్ని వైద్యశాఖకు తెలిపే అవకాశాలుంటాయి. ఇలాంటి పునరావృతం కావని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

### అబారన్ చేస్తే రూ. 50 వేల నుండి రూ. లక్ష వరకు వసూలు

గతంలో లింగనిర్ధారణ పరీక్షలకు రూ.5 నుంచి రూ.10 వేల వరకు తీసుకునేవారని, ప్రస్తుతం లింగ నిర్ధారణకే రూ.10 నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. లింగనిర్ధారణ ద్వారా అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో దానిని సాకుగా చూపి గర్భనిచ్చితికి ప్రైవేట్ ఆస్పత్రులు రూ.50 వేల నుండి రూ. లక్షవరకు వసూలు చేస్తున్నట్లు సమా చారం. కొన్ని ఆస్ప త్రులు రహస్య అబార్షన్ ల కోసం రూ.లక్షలో డబ్బులు గుంజుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తున్నా యి. నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్ చేసుకున్నా, చేసినా వాళ్లు ఇద్దరూ నేరస్తులే. కానీ ఈ తతంగమంతా చాటుమాటునే జరుగుతోంది. మరోవై పు ఇటువంటి అబార్షన్ వల్ల అమాయక గర్భిణీల ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. అలాగే అవాంచీత గర్భం దాల్చినవారు సైతం గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్న కోసం ప్రవేట్ ఆస్పత్రులకు వస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం ఇలాంటి వారిలో కొందరు మెడికల్ షాపులకు వెళ్లి ఆన్ వాంటెడ్ కిట్లను తీసుకుంటున్నారు. ఐదారు రోజుల పాటు వీటిని తీసు కుంటే అబార్షన్ జరుగు తుందని వైద్యులు చెబుతున్నట్లు తెలుస్తోంది. గర్భనిర్ధారణ అయిన నెల రోజు ల్లోపే ఈ కిట్ పనిచేస్తుందని తెలియక కొందరూ ఆ తర్వాత కూడా వాడి తీవ్రమైన ఆనారోగ్య సమస్యలు కొనితెచ్చుకుం టున్నారని కొందరు గైనాకాల జీస్టులు పేర్కొంటున్నారు.



### చట్టం ఏం చెబుతుందంటే.

లింగనిర్ధారణ పరీక్షలను నిర్ధారించి పీసీఎన్ఐటీ చట్టాన్ని తీసుకొచ్చారు. పుట్టబోయే శిశువులో జన్యు పరమైన లోపాలను గుర్తించడం, జీవక్రియ రుగ్మతలు, పుటుడ్డతో వచ్చే వైకల్యాలు,క్రోమోజోములు, అసాధారణంగా ఉండటం. లాంటి అంశాలను అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా తెలుసుకోవచ్చు. వీటి వరకే పరిమి తం కావాలని పీసీఎన్ఐటీ చట్టం చెబు తోంది. కానీ ఇది ఎక్కడ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. బృణహత్యాల నిర్మూలనకు ప్రత్యేకంగా కమిటీ లు వేసిన అవి నామ మాత్రంగానే జరుగుతున్నాయి. తల్లిదండ్రుల్లో ఏమాత్రం అవగాహన లేకపోవడంతో గుబ్బుచప్పుడు కాకుండా భ్రూణ హత్యలకు పా ల్పడుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. అడ శిశువు అనగానే అంతమొందించేందుకు ఆగ మేఘా ల మీద వైద్యులను సంప్రదిస్తున్నారు. బాధితుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న కొందరు వైద్యులు భయభ్రాంతులకు గురిచేసి రహస్యంగా ఆబార్డను చేసి లక్షల్లో డబ్బులు దండు కుంటున్నారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్యఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు జిల్లా వైద్యాధికారి నేతృత్వంలో తరుచు ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లను పర్య వేక్షణ చేయాల్సి ఉంటుంది. కానీ క్షేత్రస్థాయి లో ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలకు అడ్డూ అదుపులేకుండా పోతుంది. నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. కమిటీల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. యేడాదికి ఒకటి రెండు సార్లు కూడా సమావేశమైన దాఖలాలు కనిపించడం లేదు. ఏదో నామమాత్రంగా కమిటీలను వేసి వదిలేస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఆస్పత్రులను సీజ్ చేసి వాటి గుర్తింపును రద్దు చేయాలని ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేప !

- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టుబడిన టేక్మాల్ ఎస్సై
- బిల్డింగ్ పై నుంచి దూకి పరుగులు పెట్టిన ఎస్ఐ
- సినీ పక్కిలో చేజింగ్ చేసి పట్టుకున్న ఏసీబీ సిబ్బంది
- ఎస్సై అరెస్టుతో పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు..







**టేక్మాల్, నవంబర్ 18 (సిరిన్యూస్):** అవినీతి నిరోధక శాఖకు మెదక్ జిల్లా టేక్మాల్ ఎస్సై రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని హసన్ మహమ్మద్ పల్లి గ్రామంలో హార్వెస్టర్ బ్యాటరీ చోరీ సంఘటనలో బాధితుల వద్ద 50 వేల లంచం తీసుకుంటూ టేక్మాల్ ఎస్సై ఏసిబికి పట్టుబడ్డారు. బాధితుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వరి కోత యంత్రం కు సంబంధించిన బ్యాటరీ టూల్ బాక్స్ ల దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారణ ప్రారంభించారు. అందులో భాగంగా బాధితుల నుండి 80 వేల రూపాయలు కావాలని డిమాండ్ చేసినట్టు బాధితులు పాండునాయక్ ఆరోపించారు. తన వద్ద లేవని ఎన్నిమార్లు విన్నవించుకున్నా బూతు మాటలు తిడుతూ లంచం ఇస్తేనే బాగుంటుంది లేదంటే నీ సంగతి చూస్తానంటూ బెదిరించినట్లు బాధితుడు వాపోయాడు. భయపడ్డ బాధితుడు ఫోన్ పే ద్వారా 10 వేలు, నగదు రూపంలో పది వేలు అందజేసిన కూడా ఇంకా కావాలని వేధించినట్లు బాధితుడు పాండు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపాడు. ఎస్సై కోరిన మరో 50 వేల రూపాయలను నగదు రూపంలో ఇచ్చేందుకు ఏసిబి అధికారులు పథకం వేశారు. మంగళవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజేష్ కు బాధితుడు పాండు నాయక్ 50 వేల రూపాయలను అందజేస్తున్న క్రమంలో అవినీతి శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి నుంచి తప్పించుకునేందుకు గాను టేక్మాల్ ఎస్సై రాజేష్ పోలీస్ స్టేషన్ భవనం పైనుంచి దూకి కిలోమీటర్ వరకు పరుగులు తీశాడు. పట్టుకునేందుకు ఏసీబీ అధికారుల బృందం గ్రామ శివారు వరకు పరుగులు తీసి మరీ పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి విచారణ చేపట్టారు. అవినీతి ఎస్సై ఏసీబీకి దొరకడంతో టేక్మాల్ మండల ప్రజలు పోలీస్ స్టేషన్ ముందు టపాసులు పేల్చి సంబరాలు చేసుకోవడం గమనార్హం.

# ప్రజాస్వామ్యం అపహాస్యం !

- కాంగ్రెస్ దురహంకారానికి నిదర్శనం
- ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు..
- బిఆర్ఎస్ నేతపై పెట్టిన అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ చేయాలి
- డీజిపిని కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి, నవంబర్ 18(సిరిన్యూస్)** కాంగ్రెస్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు కొత్త ప్రభాకర్ రెడ్డి ,చింతా ప్రభాకర్ ,మాజీ ఎమ్మెల్యేలు శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి లు విమర్శించారు.మెదక్ బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ ,మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు పై పెట్టిన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసు పై సమగ్ర దర్యాప్తు జరపాలని డీజీపీ శివధర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతల ప్రోద్భలంతోనే బీఆర్ఎస్ నేతల పై పోలీసులు తప్పుడు కేసులు బనాయిస్తున్నారని డీజీపి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. తప్పుడు కేసులు ఉపసంహరించుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు..మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు పైన పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసును వెంటనే తొలగించాలనీ డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల నుండి అధికార పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతిపక్షా పాత్రలో ఉండి ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దారుణమన్నారు. మెదక్ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు సరిగా పనిచేయడం లేదని చెప్పినందుకే కక్ష్యపూరితంగా ఈ అక్రమ కేసులు పెడుతున్నారనీ ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అభాసుపాలు అవుతుందన్నారు.ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుని తిట్టుకోవడం లేదా ఏదైనా సంభాషణ కలిగి ఆధారాలు ఉన్నపుడు మాత్రమే అట్రాసిటీ కేసులు బుక్ చేయాలి కాని అర్ధరహితంగా పోలీసుకు విచక్షణ కోల్పోయి అధికార పార్టీ నాయకులు చెప్పిన మాటలు విని కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే అక్రమ కేసులు పెడుతున్నారని ప్రశ్నించారు. ఒక వ్యక్తి 13న సంఘటన జరిగిందని 16నఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు ప్రతిపక్ష పార్టీ నాయకుల ఇంటికి వెళ్లి అరెస్టు చేస్తామని, బెదిరింపులు చేయడంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు.అదే ప్రతిపక్ష నాయకులు కేసులు పెడితే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పోలీసులను ప్రశ్నించారు.ఈ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పైన ఏదో రకంగా అక్రమ కేసులు పెట్టడం జరుగుతుందనీ ఆరోపించారు.ప్రజాస్వామ్యం అంటే ప్రతిపక్ష నాయకుల పైన కేసులు పెట్టడమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.. మామిళ్ళ ఆంజనేయులు పైన పెట్టిన తప్పుడు ఎస్సీ ఎస్టీ కేసు విచారణ జరిపి తొలగించాలని డిజిపిని కోరారు. ప్రతిపక్ష నాయకులు పెట్టిన కేసుల పైన చర్యలు తీసుకోవాలని డిజిపిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్. బిఆర్ఎస్ నాయకులు ఆర్కే శ్రీనివాస్, వంజరి జయరాజ్, భీమరి కిషోర్ తదితరులు ఉన్నారు.





# నిరుపేద లకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



▪ సీపీ ఎం డిమాండ్

**పటాన్ చెరు,నవంబర్,18 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని పెద్ద కంజర్ల గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళ వారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద కంజర్ల గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ పెద్ద కంజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 120, 121, 125 లలో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు పేరుతో 240 ఎకరాల ప్రభుత్వ భూములు సేకరించిందని అన్నారు. దీని వల్ల దాదాపు 200 మంది గ్రామ రైతులు నిర్వాసితులయ్యారని అన్నారు. పరిహారం పూర్తి స్థాయిలో రానప్పటికీ, అనేక మంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. భూసేకరణ సందర్భంలో జిల్లా కలెక్టర్ గ్రామంలోని నిర్వాసితులకు అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా గ్రామంలో దాదాపు 200 మంది ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఇప్పటి వరకూ ఏ ఒక్కరికి ఇంటి స్థలం చూపలేదని అన్నారు. పెద్ద కంజర్ల గ్రామంలో వందల ఎకరాల భూములు అన్యాక్రాంతమవుతు ఉన్నా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ భూముల్లో అరబిందో తత్వ సంస్థ వారు అక్రమంగా క్రషర్ ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి మాత్రం వెనకాడుతున్నారని అన్నారు. పెద్ద కంజర్ల ప్రభుత్వ భూముల పైన సమగ్రమైన దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద కంజర్ల గ్రామస్తులకు ఇచ్చేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, ముత్యాలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆధార్ లేకున్నా బడిలో చేరొచ్చు

- జనన ధ్రువీకరణ పత్రమూ అవసరం లేదు
- అవి లేవని బడిలో ప్రవేశాలను నిరాకరించొద్దు
- టీసీ జారీలో ఆలస్యం చేస్తే చర్యలు తప్పవు
- రాష్ట్రంలోని అన్ని స్కూళ్లకు విద్యా శాఖ ఆదేశాలు

(పటాన్ చెరు, సిరి న్యూస్) : ఆధార్, జనన ధ్రువీకరణ వంటి గుర్తింపు పత్రాలు, బదిలీ సర్టిఫికెట్ (టీసీ) వంటివి లేకపోయినా ఇకపై పిల్లలు బడిలో చేరొచ్చు. అవి ఉంటేనే ప్రవేశం కల్పిస్తామని పాఠశాలలు చెప్పడానికి అవకాశం లేదు. గుర్తింపు పత్రాలు లేని కారణంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను నిరాకరించడానికి వీల్లేదని తెలంగాణ విద్యా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆధార్, జనన ధ్రువీకరణ వంటి గుర్తింపు పత్రాలు లేనందున నగరం లోని ఇతర రాష్ట్రాలకు చెందిన వలస శ్రామికుల పిల్లలను పాఠశాలల్లో చేర్చుకోవడం లేదు. అందువల్ల వారంతా

చదువుకు దూరమవు తున్నారని వివరిస్తూ. కొన్ని పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ విద్యా శాఖ స్పందించింది. విద్యా హక్కు చట్టం-2009, సెక్షన్ 14(2) ప్రకారం జనన ధ్రువీకరణ వంటి గుర్తింపు పత్రాలు లేని కారణంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను నిరాకరించడానికి వీల్లేదని ఈ నెల 14న విడుదల చేసిన జీవోలో పాఠశాల విద్యా శాఖ స్పష్టం చేసింది. ఎలాంటి పత్రాలు లేక పోయినా పిల్లలకు ప్రవేశం కల్పించాలని తెలంగాణ లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో విద్యార్థి ఒక పాఠశాల నుంచి మరొక పాఠశాలకు మారు తున్నప్పుడు బదిలీ సర్టిఫికెట్ (టీసీ) వెంటనే జారీ చేయాలి. జాప్యం చేసిన పక్షంలో సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని కూడా అందులో హెచ్చరించారు. టీసీ లేక పోయినా పిల్లలను స్కూల్లో చేర్చుకోవాలని ఆదేశించారు.

# జోగిపేటలో నాశ ముక్త భారత్ అభియాన్ ర్యాలీ



- మున్సిపల్ కమిషనర్ రవీందర్

**ఆందోల్ నవంబర్ 18 (సిరి న్యూస్) :** జోగిపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బందితో విద్యార్థి విద్యార్థినులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బసవేశ్వర విగ్రహం నుంచి హనుమాన్ టెంపుల్ వరకు శాంతియుతంగా ర్యాలీగా వస్తు మాదకద్రవ్యాలను నివారించాలి సమాజాన్ని కాపాడాలి డ్రగ్స్ ను అరికట్టాలి యువతను కాపాడాలి అనే నినాదాలతో శ్లోకం ఇస్తూ సాగినటువంటి ర్యాలీ హనుమాన్ టెంపుల్ వద్ద మానవహారాన్ని చేస్తూ మున్సిపల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులతో సమాజంలో మాదకద్రవ్యాలు తీసుకోవడంలో యువత చాలా నాశనానికి గురవుతున్నది దాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల్లో భాగంగా నాశ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమాజాన్ని యువతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది కాబట్టి మాదకద్రవ్యాలు అమ్మినచో మాదకద్రవ్యాలు విక్రయించినచో కనిపిస్తే అధికారులకు ఫిర్యాదు చేసినట్లయితే సమాజానికి మనమే మార్పుగా



తీసుకురావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్, మెప్మ ఇన్చార్జి బిక్షపతి, ఆర్ ఐ నారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, మున్సిపల్ సిబ్బంది, ఆర్ పి రొయ్యల అనిల్ కుమార్, ద్వాక్రా గ్రూప్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నార్మల్ డెలివరీలకు అధిక ప్రదాన్యత ను ఇవ్వాలి



**గజ్వేల్ నవంబర్ 18(సిరి న్యూస్)** గజ్వేల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నెలకు 300 నుండి 400 వరకు ప్రసవాలు జరుగుతున్నాయని, ఆ ప్రసవాలలో సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ డాక్టర్ లు పేషంట్లతో అన్యోన్యంగా మెలగాలని జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. మంగళ వారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్న ఆయన ఆకస్మికంగా సందర్శించి డాక్టర్ లు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాత శిశు ఆరోగ్య కేంద్రం లో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. హాస్పిటల్ కు కావలసిన మౌలిక వసతులు, సౌకర్యాలు, వైద్య పరికరాలు అందిస్తామని, వైద్యం విషయం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే డాక్టర్ ల విధి అని మీ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎంఎల్ సి యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ చంద్రకళ, డి సి ఎచ్ ఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు






## బీఆర్ఎస్ గురించి కవిత మాట్లాడడం సరి కాదు

▪ దాచారం కనకయ్య



**గజ్వేల్ నవంబర్ 18 (సిరి న్యూస్)** హరీష్ రావు గురించి మాట్లాడకపోతే కవితకు పొద్దు గడవడం లేదని జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య కవితపై ఫైర్ అయ్యారు.మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మాజీ మంత్రి హరీష్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కవిత మాట్లాడిన తీరు సరికాదని, ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు ఇబ్బంది పడ్డారన్నారు. పార్టీని ఉద్దేశించి మాట్లాడకపోవడం మంచిదని, ఎవరిని సంతోష పెట్టడానికి అలా మాట్లాడుతుందో అర్థం కావడం లేదన్నారు. మెదక్ లో ఏడు స్థానాలు గెలిపించుకుని హరీష్ రావు జిల్లా ప్రజల గుండెల్లో ఉన్నారనీ, జైలుకు వెళ్లడం, ఎంపీగా గెలవకపోవడం కవిత కర్మ కాదా అని మడిపడ్డారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు




**గుమ్మడిదల, నవంబర్ 18 (సిరిన్యూస్)** : విద్యార్థులలో సృజనాత్మకతకు పదును పెట్టి బావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ మానిక్ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసినదే. అందులో భాగంగా సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ సైన్స్ గణిత పర్యావరణ అంశాలపై విద్యార్థులు పలు రకాల నమూనాలను రూపొందించి ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నారు.. చిన్నారి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి నూతన ఆవిష్కరణ పోటీలే ఇన్స్పైర్ మానిక్ కి కేంద్ర విజ్ఞాన సాంకేతిక శాఖకు చెందిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఈ పోటీలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025-26, నారాయణఖేడ్ లో నిర్వహించిన కార్యక్రమంలో గుమ్మడిదల మండలం కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గైడ్ టీచర్ ఆర్. శివకుమార్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థి శ్రావ్య స్మార్ట్ ఫుడ్ స్టోరేజ్ మానిటరింగ్ సిస్టం, జె. అంకిత పదవ తరగతి విద్యార్థి ట్రాక్టర్ సెన్సార్లతో కదలికను గుర్తిస్తుంది అనే అంశం పైన పాల్గొన్నారు.

- **నారాయణఖేడ్ లో జరిగిన సైన్స్ ప్రదర్శనలో కానుకుంట విద్యార్థులు**

**స్మార్ట్ ఫుడ్ స్టోరేజ్ మానిటరింగ్ సిస్టం :**

ఈ ప్రాజెక్టు ద్వారా సెన్సార్, మైక్రో కంట్రోలర్ ఆధారిత రియల్ టైం పర్యావరణ పర్యవేక్షణ సూత్రంపై పనిచేస్తుంది.. ఉష్ణోగ్రత మరియు తేమ సెన్సార్లు ఆహార నిల్వ ప్రాంతాలలోని పరిస్థితులను నిరంతరం కొలుస్తాయి ఈ వివరాలు మైక్రో కంట్రోలర్ కు పంపబడతాయి అది డేటాను విశ్లేషిస్తుంది కొలిచిన విలువలు సురక్షిత పరిమితులను మించితే వ్యవస్థ హెచ్చరికలు లేదా ఆటోమేటిక్ నియంత్రణ చర్యలను ప్రారంభిస్తుంది. ఈ విధంగా ఆహార నిల్వకు అనుకూల పరిస్థితులు కొనసాగి నాశనం తగ్గి ఆహారం వ్యర్థం తగ్గుతుంది.




## గోకుల్ నగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

- **పలు అభివృద్ధి పనుల పరిశీలన**





**పటాన్ చెరు, నవంబర్,18, (సిరి న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ కాలనీలో మంగళవారం ఉదయం పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గోకుల్ నగర్ కాలనీలో నిర్మించనున్న నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం స్థల పరిశీలన చేశారు.. అనంతరం కాలనీలో తుది దశ నిర్మాణంలో ఉన్న యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, పటాన్ చెరు యాదవ సంఘం అధ్యక్షుడు దేవయ్య యాదవ్, మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, బోడి నరసింహ, కోండి మల్లేష్ గారు, చిన్న శ్రీశైలం గారు, దండు సురేష్, మెట్టు కళ్యాణ యాదవ్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 290 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




**పటాన్ చెరు, నవంబర్ 18, (సిరి న్యూస్):** అక్రమం గా తరలిస్తున్న పీ డీ ఎస్ బియ్యాన్ని పటాన్ చెరు పోలీసులు పట్టుకున్నారు. మంగళ వారం సాయంత్రం ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఇస్నాపూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీ ల్లో GJ 03 BV 9952 నంబరు గల లారీ లో అక్రమ బియ్యం పట్టుబడ్డాయి.ఈ లారీ నీ అపి పటాన్ చేరు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ తో తనిఖీ చేసి రేషన్ బియ్యము గా నిర్ధారణ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ బియ్యాన్ని తూకము చేయగా 290 క్వింటాళ్లుగా ఉన్నవి. ఈ కేసులో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్ దార్ కే. అనూప్ దేవానంద్ ఫిర్యాదు మేరకు లారీ యజమాని జలకేసరి సింహ్, జయవీర్ సింహ్, లారీ డ్రైవరు నారా బాయి లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



### భవిష్యత్తు అవసరాల కోసమే

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

- **పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు**
- **అసైన్మెంట్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు**
- **భూముల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
- **పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్ పూర్, నవంబర్ 18,(సిరి న్యూస్)** శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భూముల పరిరక్షణకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం రెయిన్బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూమి వివాదంపై ఎమ్మార్వో వెంకటేశం, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణ లతో కలిసి ఆయన మంగళ వారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగ కాలనీవాసులు, రెవెన్యూ అధికారులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, డెవలపర్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యంతో ఇళ్లను కొలుగోలు చేసిన కాలనీ వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు. అందరి సమక్షంలో మరోమారు జాయింట్ సర్వే నిర్వహించి పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూముల వివరాలను సేకరించి.. కబ్జాలకు గురికాకుండా పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వ పార్కులు, రహదారులను కబ్జా చేసి.. డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ కొనుగోలు దారులను మోసం చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. గజం భూమి కబ్జాకు గురైన కబ్జాదారులు జైలు ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కొన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడానికి ప్రభుత్వ భూములు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్లు, విద్యాసంస్థలు, సబ్ స్టేషన్లు, గోదాముల, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను వినియోగించబోతున్నట్లు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని కోరారు.



## జగ్గారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

- **ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్**



**సదాశివపేట. నవంబర్ 18 (సిరి న్యూస్) :** శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి ఆహ్వాన పత్రిక శ్రీ వీరాంజనేయ స్వామి మరియు వాహనం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు భక్త బృందం మరియు భజన బృందం హనుమాన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత

- గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆతిథ్య ఉపన్యాసంలో ఆధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత
- ఉపన్యాసంలో ఆర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరి

**పటాన్ చెరు, నవంబర్ 18, (సిరి న్యూస్) :**(ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మన దేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో, తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయన్నారు. కాబట్టి, స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు. ధరస్థిరత్వం, వృద్ధి, ఉపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అనేవి ఆర్బీఐ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ దువ్వూరి చెప్పారు. ధర స్థిరత్వాన్ని తక్కువ, స్థిరమైన ద్రవ్యోల్బణంగా నిర్వచించడం ద్వారా, ద్రవ్య విధానం, రెపో రేటు ద్రవ్యోల్బణం, వినియోగం, పెట్టుబడి, మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్ను'గా డాక్టర్ సుబ్బారావు అభివర్ణిస్తూ, డబ్బుల (కరెన్సీ)పై విశ్వాసాన్ని కొనసాగించడం దాని ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరి వివరించారు. అధిక ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణం.. రెండూ ఆర్థిక పనితీరును తీవ్రంగా దెబ్బ తీస్తాయని పేర్కొంటూ, వడ్డీ రేట్లు, ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా ఆర్బీఐ ద్రవ్యతను ఎలా నిర్వహిస్తుందో విశదీకరించారు. ద్రవ్యోల్బణ అంచనాలు స్వీయసంతృప్తిగా మారగలవు కాబట్టి, కేంద్ర బ్యాంకులు వాటిని చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఆర్బీఐ కీలక విధులను డాక్టర్ సుబ్బారావు ఏకరువు పెట్టారు. కరెన్సీని ముద్రించిపంపిణీ చేయడం, ద్రవ విధానాన్ని రూపొందించడం, (విదేశీ) మారకపు రేట్లను నిర్వహించడం, ఆర్థిక సంస్థలు, మార్కెట్లను నియంత్రించడం, చెల్లింపుచరిష్కార వ్యవస్థలను పర్యవేక్షించడం, ప్రభుత్వాలు, బ్యాంకులకు బ్యాంకర్ గా పనిచేయడం, ఆర్థిక అభివృద్ధి ప్రోత్సహించడం, ఆర్థికాభివృద్ధి అందరి దరికి చేర్చడమని ఆయన తెలియ జేశారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని గుర్తు చేసుకుంటూ, డాక్టర్ రావు ఆర్బీఐ గవర్నర్ గా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అల్లకల్లోల సమయాలలో విశ్వసనీయత, ప్రశాంతమైన నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక వ్యవస్థ, పరస్పర అనుసంధాన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, బ్యాంకింగ్, బ్యాంకింగేతర సంస్థలను నియంత్రించడం ద్వారా ఆర్బీఐ రూపాయి క్రమబద్ధమైన కదలికను ఎలా నిర్ధారిస్తుందో, ఆర్థిక స్థిరత్వాన్ని ఎలా నిర్వహిస్తుందో డాక్టర్ దువ్వూరి విశదీకరించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిస్తూ, విస్తృతంగా పుస్తకాధ్యయనం చేయమని వారిని ప్రోత్సహించారు. తొలుత, జీఎస్ బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ అతిథిని స్వాగతించి, సత్కరించారు. ప్రొఫెసర్ అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులు ఎస్.శాండిల్య అతిథిని పరిచయం చేయగా, ఆర్.ఎస్.మీనాక్షి, జి.అన్సికలు వందన సమర్పణ చేశారు.ర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరీ ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మన దేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో, తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయి కాబట్టి, స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు.



# యువత డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలి

- యాంకర్, నటుడు, బిగ్ బాస్ ఫేమ్ శేఖర్ బాషా

**పటాన్ చెరు, నవంబర్ 18, (సిరి న్యూస్)** యువత డ్రగ్స్ బారిన పడకుండా వారందరినీ చైతన్య వంతులు గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల తో పాటు, మనందరిపై ఉందని ప్రముఖ యాంకర్, నటుడు, బిగ్ బాస్ ఫేమ్ శేఖర్ బాషా తెలిపారు. విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించే దిశగా మంగళవారం ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శేఖర్ బాషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మంచి భవిష్యత్తు ఉన్న యువతను డ్రగ్స్ బారిన పడేలా కొంతమంది కుట్రలు చేస్తున్న సంఘటనలు అనేకం బయట పడుతున్నాయని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నిరోధానికి పోలీస్, నార్కోటెక్ శాఖలు సమర్థవంతంగా పనిచేస్తున్నా, కొన్ని ముఠాలు వారి కళ్ళు కప్పి ఈ దందా కొనసాగిస్తున్నాయన్నారు. యుక్త వయసులో యువత కొన్ని ఆకర్షణలకు లోనవటం సహజమని, మద్యం, డ్రగ్స్, సిగరెట్లు తదితర వ్యసనాలకు వీరు లోనవకుండా ఈ సమయంలో తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మంచి మార్గంలో నడిచేలా చూసుకోవాలన్నారు. యువకులు కూడా మాదక ద్రవ్యాల నిరోధానికి నడుం బిగించి మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న వారి వివరాలను స్థానిక పోలీసులకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రమాణం చేయించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి సహకారం అందించిన శేఖర్ భాషకు ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**అమీన్ పూర్, నవంబర్ 18, (సిరి న్యూస్) :** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నేడు భక్తి శ్రద్ధల నడుమ శ్రీ రాజ్యశ్యామల దేవి హోమం నిర్వహించారు. 13 మంది వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం ఘనంగ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి చిత్రాన్ని ముగ్గుతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటా సుధ శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశిధర్ గుప్తా, మల్లికార్జున్



రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, శశిధర్ రెడ్డి మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ నిర్వాహకులు మాట్లాడుతూ.. కార్తీక మాసం సందర్భంగా రాజ్యశ్యామల దేవి హోమం నిర్వహించడం పుణ్యకరమైన కార్యం. గురువుల సూచనల ప్రకారం ఈ దేవత భక్తుల కోరికలను శీఘ్రంగా తీర్చే తల్లిగా ప్రసిద్ధి చెందింది. ఆలయ కమిటీ మరియు భక్తుల సహకారంతో హోమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగాం" అని తెలిపారు. మంగళవారం రోజు మాస శివరాత్రి ఉండటంతో ఈ హోమానికి మరింత ప్రాధాన్యం చేకూరిందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# చైన్ స్నాచింగ్ కు ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

**పటాన్ చెరు, నవంబర్ 18, (సిరి న్యూస్) :** మంగళ వారం నాడు ఉదయము పటాన్ చెరు జీ ఏం ఆర్ రోడ్ లో నీ అపోలో ఫార్మసిలో పనిచేస్తున్న జాటోత్ నిఖిత అనే మహిళా ఉదయము 6.00 గంటల సమయమున స్టోర్ తెరచి స్టోర్ లో పని చేస్తుండగా ఉదయం 6.20 గంటల సమయములో గుర్తు తెలియని వ్యక్తి మొఖానికి మాస్క్ దరించి ఆ మహిళా మెడలో ఉన్న బంగారు చైన్ ను బలవంతముగా గుంజుకొనుటకు ప్రయత్నించగా ఆ వ్యక్తిని నెట్టివేసి గట్టిగా అరిచేసరికి అతను అక్కడి నుండి పారిపోయాడు. ఈ విషయం లో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు రాగా, పటాన్ చెరు క్రైమ్ పోలీసులు సి సి కెమెరా ల లో రికార్డు అయిన దానిని పరిశీలించి నిందితుడిని పట్టుకున్నారు. కెమెర లో రికార్డు ఆయన వివరాలు పరిశీలించి, పటాన్ చెరు క్రైమ్ పోలీసు అతని ముఖ కవలికలను బట్టి, ఆ వ్యక్తి శరీర ఆకృతిని బట్టి నేరము జరిగిన గంటలో చాక చక్యంగా చైన్ స్నాచర్ అయిన కొమర గూడెం లోకేశ్ గా గుర్తించారు. ఇతను చైతన్య నగర్, లో నివాసం ఉంటున్న సమయం లో అతడిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# గ్యాస్ పైప్ లీకై తప్పిన ప్రమాదం

- మండల కేంద్రంలో ఘటన



**ఝరాసంగం నవంబర్ 18 సిరి న్యూస్ :** వంట గ్యాస్ పైప్ లీకై వంట రూమ్ లోని సామాగ్రి మొత్తం ధ్వంసమైన ఘటన మండల కేంద్రంలో బుడగ జంగం కాలంలో చోటుచేసుకుంది. చుట్టుపక్కల వారు తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారిగానే ఉద్గి. మల్లమ్మ వంట చేయడానికి స్టవ్ ను వెలిగించి వంట చేస్తున్న క్రమంలో గ్యాస్ పైప్ లీకై మంటలు అంటుకున్నాయని పేర్కొన్నారు. దీంతో వంటగదిలోని వంట సామాగ్రితో పాటు బాధితురాలికి కాలికి కొంచెం గాయమైనట్లు పేర్కొన్నారు. దీంతో ఆమె భయభ్రాంతులకు గురై బయటికి పరుగులు తీశారని, చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వడంతో మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన మంటలు ఆరకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారన్నారు. అంతేకాకుండా స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విచారణ చేపడతామని రెవెన్యూ అధికారులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.



## మాదకద్రవ్యాల నిర్మూలనలో

▪ ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి

# అందరూ భాగస్వాములవ్వాలి

**చేగుంట నవంబర్ 18,సిరి న్యూస్) :**యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని మండలం లో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల , వినియోగంపై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం 15 ఆగస్టు 2020 నుంచి నషాముక్త్ భారత్ అభియాన్‌ను దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలు పూర్తిగా డ్రగ్స్ రహిత భారతదేశంలో స్వేచ్ఛగా జీవించాలన్నదే నషాముక్త్ భారత్ అభియాన్ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ అభియాన్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, మండలం వ్యాప్తంగా మరింత విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామనీ అన్నారు. మాదక ద్రవ్యాలు వ్యక్తి ఆరోగ్యాన్నే కాకుండా,కుటుంబ సౌఖ్యాన్ని, సమాజ స్థిరత్వాన్ని కూడా దెబ్బతీస్తాయని తెలిపారు. అందువల్ల యువతను క్రీడలు, చదువు మంచి అలవాట్లు అలవర్చుకొనేలా ప్రోత్సహించడం అత్యంత అవసరమని అన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడే విధంగా పునరావాస కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రతి నెలా మాదక ద్రవ్యాల నియంత్రణపై సమావేశాలు నిర్వహిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టి పరిస్థితులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. మండలంను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదనీ, ప్రజలను ప్రధాన భాగస్వాములను చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న నషాముక్త్ భారత్ అభియాన్‌ను అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్ ఐ 2, బిక్య నాయక్,ఏ ఎస్ ఐ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## బాలికల భద్రతపై

▪ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

# భరోసా అవగాహన సదస్సు

**మెదక్ నవంబర్ 18 (సిరిన్యూస్) :** బాలికలపై లైంగిక దోపిడీ దుర్వినియోగం, హింస నివారణకై పోక్సో చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భరోసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.భరోసా సిబ్బంది బాలికల పై లైంగిక దోపిడి, దుర్వినియోగం మరియు హింస నివారణపై అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సురక్షిత ప్రవర్తనా పద్ధతులు, ప్రమాద సంకేతాలను గుర్తించడం, సహాయం కోసం ఎప్పుడు ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా మెదక్ భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి సౌమ్య గారు విద్యార్థులకు పోక్సో చట్టాల పై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అంశాలను ఉదాహరణలతో వివరించారు. లైంగిక వేధింపులకు గురైన సందర్భంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు నుండి నిందితుడికి శిక్ష పడే వరకు జరిగే మొత్తం చట్టపరమైన ప్రక్రియను కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఎఫ్ఐఆర్ నమోదు, మెడికల్ పరీక్ష, కౌన్సెలింగ్, కోర్టు విచారణ, మరియు బాధితురాలికి అందించే సహాయక చర్యల గురించి వివరించారు. బాధితులను రక్షించడం, వారి గోప్యతను కాపాడడం, మరియు నిందితుడికి శిక్ష పడడం వరకు భరోసా కీలక పాత్ర పోషిస్తుందని ఆమె తెలిపారు.బరోసా సెంటర్ కౌన్సెలర్ విద్యార్థులకు ఫిలిస్ క్రిస్టల్ పద్ధతి ద్వారా నిర్వహించే థెరపీల గురించి వివరణాత్మకంగా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. పిల్లలపై జరిగే అకృత్యాలు, లైంగిక దాడులు వంటి నేరలను నివారించడానికి 2012 లో పోక్సో చట్టం అమలులోనికి వచ్చిందని అన్నారు.పిల్లలపై జరిగే నేరలకు నిందితులకు 3 సంవత్సరల నుండి జీవిత ఖైదు లేదా ఉరి శిక్ష వంటి కఠిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు.పిల్లల పై జరిగే నేరలను నివరించడానికి అవగాహనా సదుస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి మరో ముగ్గురికి పోక్సో చట్టాల పైన అవగాహనా కల్పించాలని విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు. సమాచార మధ్యమాలను అవసరం ఉన్నంత వరకే వాడుకోవాలని, అపరిచిత వ్యక్తులు పంపే మెస్సేజ్ లకు స్పందించవద్దని అయన తెలిపారు. మహిళల భద్రత, బాలికల రక్షణ, మరియు చట్టపరమైన సహాయం అందించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. బాలికలు ఎదుర్కొనే సమస్యలను భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని, ప్రతి విద్యార్థి భద్రత కోసం పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటుందని అదనపు ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ సి డబ్ల్యూసి మెంబెర్ ఉప్పలయ్య,ఎల్ సి పి ఓ బాలనర్సిములు, ఇంచార్జ్, డి ఈ ఓ విజయ, స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాణి, భరోసా టీం పాల్గొన్నారు..





# ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



- హనుమాన్ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి
- డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**కౌడిపల్లి నవంబర్ 18 ( సిరి న్యూస్):** శ్రీ హనుమాన్ కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం కౌడిపల్లి మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద శ్రీ హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు గ్రామ పురోహితులు రాజేశ్వర శర్మ, సుమన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం, పంచామృతాభిషేకం చందన అలంకరణ, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, డిసిసి ,అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి రాజకీయ ప్రముఖులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవానికి విచ్చేసిన అతిధులకు గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో పండరీగం గౌడ్, నాయిబ్రహ్మ మెదక్ జిల్లా అధ్యక్షుడు స్వామి నాయి, బి



ఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్, అల్మాయి పేట ఎల్లం, మైపాల్ రెడ్డి, పోల నవీన్, రాయగిరి గౌడ్, వీరేశం అప్ప, నర్సింలు గౌడ్,జీవన్ గౌడ్, ప్రదీప్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, రాజు, రాము,లక్ష్మణ్, శంకర్,సత్యనారాయణ రెడ్డి, కిష్టయ్య,మర్రి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, గోవిందుపల్లి రాజు, రాజు గౌడ్, గ్రామ పెద్దలు మహిళా భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు..



### టెట్ నుండి మినహాయిస్తూ

# పార్లమెంటులో చట్ట సవరణ చేయాలి

- పీఆర్టీయూ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 18(సిరి న్యూస్) :** సెప్టెంబర్ 1 ,2025 రోజున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉపాధ్యాయులందరూ ఉద్యోగంలో కొనసాగాలంటే రెండు సంవత్సరాల లోపు తప్పనిసరిగా టెట్ పాస్ కావాల్సి ఉందని, ఇది ఉపాధ్యాయులను ఎంతో మనోవేదనకు గురిచేస్తుందని పిఆర్టియు అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అయన విలేకర్లతో మాట్లాడారు. 25, 30 సంవత్సరాల సర్వీసు కలిగిన ఉపాధ్యాయులు ప్రస్తుతము టెట్ రాసి పాస్ కావడం అంటే చాలా శ్రమతో వేదనతో కూడుకున్న పని అన్నారు.అందువల్ల కేంద్ర ప్రభుత్వము స్పందించి విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 23 అండర్ 2 సెక్షన్ ను సవరించి ఉపాధ్యాయులకు 2010 కంటే ముందు నియామకమైనటువంటి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇస్తూ చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 2010 కంటే ముందు నియామకమైనటువంటి ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష పాస్ కావడం నుంచి మినహాయింపు కోరుతూ చట్ట సవరణ చేయాలి అనే డిమాండ్ తో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి ,సుంకరి బిక్షం గౌడ్ లు ఢిల్లీలో ఉండి కేంద్ర ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రిని మరియు ఇతర మంత్రులను ఎన్సిటిఈ అధికారులను కలుస్తూ చట్ట సవరణ కోసము గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని అయన తెలిపారు.

# జీరో టిల్లేజ్ పద్ధతుల ద్వారానే భూసారం పెరుగుదల

**నర్సాపూర్ నవంబర్ 18 (సిరి న్యూస్) :** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న ,పొద్దుతిరుగు పువ్వు, ఆముదం పంటల్లో అనుసరిస్తున్న జీరో-టిల్లేజ్ పద్ధతులపై మంగళవారం నర్సాపూర్ రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. మిరప పంటలో వ్యాపించే రోగాలు వివిధ హానికర కీటకాలు,వాటి వలన నష్టం నివారణ చర్యలపై చర్చించారు.. జీరో-టిల్లేజ్ పద్ధతుల ద్వారా నేల భుజ బలం (సాయిల్ స్ట్రక్చర్) మెరుగుపడడం, నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండడం,సాగు ఖర్చులు ,ఇంధన వినియోగం , కార్మిక శ్రమ తగ్గడం జరుగుతుందని ఆధునిక పద్ధతిలో ఆలోచనతో సాగుచేయడంతో అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు వివరించారు. సేంద్రియ కార్బన్ నిల్వ పెరగడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ రైతు వేదిక సభ్యులు,తెలంగాణ రైతు రక్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల శేఖర్ ఏఈఓ మోహన్ రైతు వేదిక సభ్యులు, మల్లారెడ్డి విద్యార్థులు సిరి వర్ష, త్రిశల, యశశ్రీ, ఏ.వైష్ణవి, వినూత్న, ఎం.వైష్ణవి, జాహ్నవి, జయ, పవనీ, జాగృతి, వాగ్దేవి పాల్గొన్నారు.



### అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ

# స్వామి ద్వితీయ వార్షికోత్సవం

**అల్లాదుర్గం.. సిరి న్యూస్ (నవంబర్18)** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి హోమం, అభిషేకం, విశేష పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు బాసన్న గారి బలరాం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి వార్షికోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



# శివయ్య కోసం ప్రత్యేక పూజలు



**తూప్రాన్ నవంబర్ 18 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ జేజపట్నం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన పూజారి సలాక ఆత్రేయ శర్మ తెలిపారు పవిత్ర కార్తీక మాసంలో భాగంగా మంగళవారం రోజు ఉదయం 5 గంటల నుండి  ఓం నమ శ్శివాయ ఓం నమ శివాయ అంటూ శివ నామ స్మరణలతో దేవాలయం నిండిపోయింది విశేష బస్మాభిషేకం మహన్యాస పూర్వక అభిషేకాలు యజ్ఞాలు నిర్వహించారు కార్తీక మాసం చివరి వారం కావడంతో దేవాలయం పోటెత్తిన భక్తజనం భక్తులు స్వామివారి ని రాత్రి వరకు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కృప కటాక్షం ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని శివాలయ అర్చకులు ఆశీర్వదించారు

### జీఎంఆర్ స్వచ్ఛంద సంస్థ

# సేవలు అభినందనీయం

**శివంపేట్ నవంబర్ 18 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్ మరియు చరణ్ పాఠశాలకు సందర్శించి జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం బహుకరించారు. అంతకుముందు జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించినందుకు జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు పాఠశాల విద్యార్థుల తరపున మరియు ఉపాధ్యాయుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చ నాయక్ మాట్లాడుతూ సమాజ సేవ చాలా గొప్పదని సమాజ సేవ చేయడం మన అందరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







- కత్తితో పొడిచి హత్య
- వివాహేతర సంబంధం కారణంగా హత్య
- మృతుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఫారూఖ్ అన్సారీ
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్ రెడ్డి



# రాయరావు చెరువుపై వ్యక్తి దారుణ హత్య

**నర్సాపూర్ నవంబర్ 18 (సిరి న్యూస్)** :నర్సాపూర్ పట్టణంలో ఉన్న రాయ రావు చెరువు సమీపంలో ఫరూక్ (25) అనే వ్యక్తిని దారుణంగా కత్తులతో పొడిచి చంపారు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు డీఎస్పీ నరేందర్ గౌడ్ సిఐ జాన్ రెడ్డి ఎస్సై రంజిత్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు వివరాలలోకి వెళితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఫారూఖ్ అన్సారీ కి దోమడుగు గ్రామానికి చెందిన సల్మా బేగం తో ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది .ఇతనికి ఇద్దరు కుమారులు ఒక్కరు కుమార్తె ఉన్నారు ఫారూఖ్ గతంలో ప్లంబర్ పని చేస్తుండేవారు ప్రస్తుతం నర్సాపూర్ లో కారు వాషింగ్ సెంటర్ లో పని చేస్తున్నారు. సల్మా బేగం నర్సాపూర్ లో చదువుకునే సమయంలో పట్టణానికి చెందిన అస్మా బేగం స్నేహితులు అయ్యారు జహీరాబాద్ పట్టణానికి చెందిన షబ్బీర్ తో ఆస్మా బేగం కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత సంవత్సరం ఇతర కేసులలో సంబంధం ఉండడంతో షబ్బీర్ జైల్లో ఉన్నారు అప్పటి నుండి ఆస్మా బేగం తల్లిగారి గ్రామమైన నర్సాపూర్ లో నివాసం ఉంటుంది ఆ సమయంలో ఫారూఖ్ ,ఆస్మా బేగం తో సనిహితంగా ఉన్నారు ఈ విషయంపై ఇద్దరి కుటుంబాల మధ్య గొడవ జరిగింది కుటుంబ సభ్యులు ఈ విషయంపై చర్చించుకున్నారు.. ఈ క్రమంలో సోమవారం రాత్రి చెరువు సమీపంలో షబ్బీర్ కుటుంబ సభ్యులు ఆస్మా బేగం భర్త షబ్బీర్, షబ్బీర్ తండ్రి తల్లి రేష్మ షబ్బీర్ స్నేహితుడు అంబా దాస్, శివారెడ్డి ఆషా బేగం తమ్ముడు మమ్మద్ పాషా అంబదాస్ రాయ రావు చెరువు దగ్గరికి పిలిపించి కాళ్లు, చేతులు పట్టుకొని షబ్బీర్ కత్తితో దారుణంగా 9 నుంచి 11 పోట్లు పొడిచారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు..

# పోలీస్ సబ్ డివిజన్ మీటింగ్



**తూప్రాన్ నవంబర్ 18 సిరి న్యూస్) :** తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మంగళవారం రోజు సబ్ డివిజన్ మీటింగ్ నిర్వహించారు సబ్ డివిజన్ పరిధికి చెందిన ముగ్గురు సి ఐ లు 12 మంది ఎస్ ఐల తో సమావేశం నిర్వహించారు సమావేశంలో అక్టోబర్ నెల లో నమోదైన అన్ని కేసులను పూర్తిగా పరిశీలించారు చాలా రోజుల తరబడి పెండింగ్‌లో ఉన్న విచారణ కేసులు అమలు కాని NBWS అలాగే ప్రాపర్టీ ఆఫెన్సెస్ డిటెక్షన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు వీలైనంత త్వరగా పెండింగ్ కేసులు లేకుండా చూడాలని ఆదేశాలిచ్చారు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు జరుగుతున్న చోట్ల జాగ్రత్తలు తీసుకోవాలని CC కెమెరాలు ఏర్పాటు చేయించాలని రోడ్డుభద్రత కోసం తీసుకోవాల్సిన అవసరాలను సూచించారు.. పోలీస్ స్టేషన్‌లలో రికార్డులు సరిగా నిర్వహించడం కేసుల విచారణను తొందరగా పూర్తి చేయండి ప్రజల భద్రతను పరిరక్షించడంలో మన పని తీరును గ్రామాలలో చైతన్యం చేయాలని డీఎస్పీ ఆదేశించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లా పనితీరునుసమీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు

# విద్యార్థులకు చలి నుండి రక్షణ కల్పించాలి

**మెదక్ నవంబర్ 18 (సిరిన్యూస్) :** అన్ని సంక్షేమ వసతిగృహాల విద్యార్థినీ విద్యార్థులకు శీతాకాలం చలి నుండి రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అన్ని సంక్షేమ శాఖాధికారులతో జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థుల శీతాకాలం చలి నుండి రక్షణగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శీతాకాలం చలి తీవ్రంగా ఉందని, ఇప్పటికే అన్ని సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు, బెడ్ షీట్స్, కార్పెట్స్, సరఫరా చేయడం జరిగిందని, ఉన్న సౌకర్యాలతో విద్యార్థులకు చలి నుండి రక్షణగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో బ్లాంకెట్స్ , అవసరమగు ప్రతిపాదనలు అందజేయాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు.విద్యార్థుల నాణ్యమైన మెనూ తయారు చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు, విద్యార్థుల నాణ్యమైన గుణాత్మక



విద్య అందించే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ,సంబంధిత గురుకుల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.



# యువకుని ఆత్మహత్య

**తూప్రాన్ నవంబర్ 18 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో మంగళవారం రోజు తెల్లవారు జామున గుర్తుతెలియని ట్రైన్ కింద పడి సాయికుమార్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు 20 సంవత్సరాల క్రితం మచిలీపట్నం నుంచి బతుకుతెరువు కోసం తూప్రాన్ కు వచ్చి కులవృత్తి కార్పెన్టర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు గత కొంతకాలంగా గిరాకీలు లేక తాగుడుకు బానిసై ఇంట్లో గొడవ పడేవాడు అని స్థానికులు చెప్పుకొచ్చారు.. రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ హనుమంత్ గౌడ్ సంఘటన స్థలానికి వచ్చి శివ పంచనామ నిర్వహించి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి సాయికుమార్ మృతదేహాన్నితరలించి పోస్టుమార్టం అనంతరం బాడీని కుటుంబీకులకు అప్పగించారు..

## కొనుగోలు సెంటర్ ను సందర్శించిన ఏవో రాజశేఖర్ గౌడ్



**చిలిపిచెడ్ నవంబర్ 18 సిరి న్యూస్) :** చిలిపి చెడ్ మండలంలో చిట్కుల్, బండ పోతుగల్ (పిసిసి) సెంట్రల్ రాజశేఖర్ గౌడ్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల కు వద్దు అమ్మ వద్దని దళారుల చేతుల్లో మోసపోకుండా, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని, ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లోనే ధాన్యం అమ్మాలని సూచించారు. దాన్యంలో 17% మించరాదని నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనిత, నర్సింలు, సెంటర్ ఇన్చార్జి రవి మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## చిలిపిచేడ్ మండలం ఫైజాబాద్ గ్రామం నుండి శ్రీశైలానికి తరలిన భక్తులు



**చిలిపి చెడు మండలం ఫైజాబాద్ గ్రామం లో కార్తిక మాసం పురస్కరించుకొని ప్రారంభం నుంచి నేడు మంగళవారం వరకు ప్రతిరోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ లోని హనుమాన్ దేవాలయంలో లింగాభిషేకాన్ని భక్తులు నిర్వహించారు. అనంతరం ఈరోజు హనుమాన్ భక్తులు అందరూ కలిసి శ్రీశైలం దేవస్థానానికి భక్తులంతా కలిసి బయలుదేరి వెళ్లారు...**

## జగ్గంపేట గ్రామంలో అంగన్‌వాడీ రికార్డులను దగ్ధం

**చిలిపిచేడ్ మండలం జగ్గంపేట లో అంగన్వాడి గదిలో భద్రపరిచిన అంగన్వాడి సంబంధించిన రికార్డులను గుర్తు తెలియని దుండగులు వ్యక్తులు తగలబెట్టారని, అంగన్వాడీ టీచర్ సహానాజ్ బేగం తెలిపారు. టీచర్ తెలియజేసిన వివరాల ప్రకారం 1987 సంవత్సరంలో నుంచి ఉన్న అటువంటి రికార్డులను రూమ్ లో భద్రపరచగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అన్ని రికార్డులు తగిలిపోయి బూడిదయ్యాయి అన్ని అంగన్వాడి టీచర్ పోలీసులకు చెప్పారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు..**

## గంజాయి పట్టివేత

**తూప్రాన్ నవంబర్ 18 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రోజు 145 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున తూప్రాన్ పోలీసులు ఎస్ ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం తో ఈరోజు సిబ్బందితో దాడి చేయగా దుగ్గూరి శ్రావణ కుమార్ వద్ద 145 గ్రాముల ఎండు గంజాయి స్వాధీన పరుచుకొని ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శివానందం తెలిపారు..

## డ్రగ్స్ నిర్మూలనకై విద్యార్థుల అవగాహన ర్యాలీ




**అల్లాదుర్గం.. సిరిన్యూస్( నవంబర్ 18)** యువత డ్రగ్స్ బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి అన్నారు.డ్రగ్స్ నిర్మూలకై నషా ముక్త్ భారత్ లో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో , వివిధ శాఖల అధికారులు మంగళవారం డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. యాంటీ డ్రగ్స్ నినాదాలతో కాలేజీ నుండి ప్రధాన వీధుల గుండా స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువత , విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కారాదని, మాదకద్రవ్యాలు జీవితాలను చిన్న బిన్నం చేస్తాయని, డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో , ఆరోగ్యవంతమైన జీవన శైలి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, సిడిపిఓ, హెల్త్ ఆఫీసర్, అధ్యాపకులు నరసింహారెడ్డి, శ్యామ్ రావు, శివకుమార్ తో పాటు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.